# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 118 | పేజీలు : 08 | మంగళవారం | 05-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# తమిళ రాజకీయాల్లో కొత్తశకం



విజయ్ సునామీతో కదలిన 'ద్రవిడ' పార్టీల కూసాలు

దశాబ్దాల ద్విపార్టీ రాజకీయాలకు ముగింపు పలికిన ఓటరు

సినిమాలను వదిలి రాజకీయాల్లోకి వచ్చిన విజయ్

గెలుపులో యువత, మహిళలు, డిజిటల్ క్యాడర్ కీలక పాత్ర

క్లియర్ ఐడియాలజీ, క్లీన్ ఇమేజ్ అభ్యర్థులు ప్లస్ పాయింట్

హైదరాబాద్ పల్స్,డెస్క్

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం ప్రారంభమైంది. ఐదు దశాబ్దాలుగా డీఎంకే-అన్నాడీఎంకే మధ్యే తిరిగిన అధికారం, ఇప్పుడు కొత్త నాయకుడి చేతికి చేరింది. సినీ రంగంలో అపారమైన ప్రజాదరణ పొందిన దళపతి విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయానికి దారి తీసిన ప్రధాన కారణాలేంటి అనే అంశంపై ప్రత్యేక కథనం.మొదటిగా, తమిళనాటలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ద్విపార్టీ వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగింది. 1967 నుంచి రాష్ట్రంలో ప్రధానంగా డీఎంకే లేదా అన్నాడీఎంకే మాత్రమే అధికారంలో ఉండటం, అవినీతి ఆరోపణలు, కుటుంబ పాలన వంటి అంశాలు ఓటర్లలో విసుగును పెంచాయి. ఈ పరిస్థితుల్లో బలమైన మూడో ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు టీవీకే ఆశాకిరణంగా కనిపించింది.విజయ్ వ్యక్తిగత నిర్ణయాలు కూడా పార్టీ విజయానికి కీలకంగా మారాయి. తన కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే కోట్లాది రూపాయల రెమ్యునరేషన్ వచ్చే సినిమాలను పూర్తిగా వదిలేయడం ఆయనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తున్నానని ఇచ్చిన సందేశం ఓటర్లను బలంగా ఆకట్టుకుంది. ఇక సిద్ధాంతపరంగా కూడా టీవీకే స్పష్టమైన దిశను చూపించింది. మత, కుల విభజనలకు దూరంగా ఉండే సెక్యులర్ భావజాలం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి

# బంగాల్ లో బీజేపీ గ్రాండ్ ఎంట్రీ

## తొలిసారిగా కమలం సర్కార్

- టీఎంసీ కోటను బద్దలు కొట్టిన కాషాయదళం
- బంగాల్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం
- ఎన్నికల్లో కీలకం అవినీతి ఆరోపణలు, మహిళల భద్రత, హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ,సిఏఏ అమలు అంశాలే అస్త్రాలు
- లెఫ్ట్, కాంగ్రెస్ బలహీనతతో పుంజుకున్న కాషాయదళం



హైదరాబాద్ పల్స్,డెస్క్

బంగాల్ రాజకీయాల్లో చరిత్రాత్మక మలుపు తిరిగింది. 15 ఏళ్ల పాటు అఖండ ఆధిపత్యంతో కొనసాగిన తృణమూల్ కాంగ్రెస్‌కు చెక్ పెడుతూ బీజేపీ ఘన విజయం సాధించింది. 'మా, మాటీ, మానుష్' నినాదంతో అధికారంలోకి వచ్చిన టీఎంసీ, అదే ప్రజల మధ్య విశ్వాసం కోల్పోయి ఓటమిని చవిచూసింది. 2021లో చేజారిన అవకాశాన్ని 2026లో బీజేపీ భారీ మెజారిటీతో అందిపుచ్చుకుని



## ఆ పార్టీ పనైపోయిందన్న బండి సంజయ్

- కాంగ్రెస్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదన్న బండి సంజయ్
- దేశ రాజకీయ ముఖచిత్రం నుంచి ఆ పార్టీ కనుమరుగవుతోందన్న బండి సంజయ్
- కీలక బిల్లులను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్య

# కేరళలో కాంగ్రెస్ గెలుపు..

## తాను చేసిన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ రేవంత్ రెడ్డి ట్వీట్

- తన ప్రచారం సందర్భంగా ప్రజలు ఎంతో అభిమానం చూపించారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ, కేరళలు ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగిన రాష్ట్రాలని వ్యాఖ్య
- కాంగ్రెస్‌ను గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికారన్న సీఎం



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. తాను కేరళలో ప్రచారం చేసిన ఫొటోలను కూడా పంచుకున్నారు. కేరళలో యూడీఎఫ్ కూటమి అసాధారణ, స్ఫూర్తిదాయకమైన విజయం సాధించిందని పేర్కొన్నారు. ఇందుకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.చారిత్రాత్మక విజయానికి ప్రధాన కారకులు అంటూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలకు కూడా అభినందనలు తెలిపారు.తాను

# చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరం

- తమిళనాడులో విజయ్ గెలుపుపై స్పందించిన కవిత
- రాజకీయ చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరమన్న కవిత
- ఈ విషయాన్ని తమిళ ప్రజలు నిరూపించారన్న కవిత
- ఈ దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపించారని వ్యాఖ్య



# హజ్ యాత్రికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

2



## అకాల వర్షాల నేపథ్యంలో సర్కార్ హై అలర్ట్..

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై

## కేంద్రంలో ఎన్డీఏ హవా..

తెలంగాణపై మోదీ ఫోకస్: ఎంపీ ధర్మపురి అరవింద్



# క్రైమ్‌లో బీహార్, ఉత్తరప్రదేశ్‌లాగా తెలంగాణ తయారైంది



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా పట్టుతప్పాయని, రాష్ట్రం బీహార్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాల మాదిరిగా మారిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రక్షణ వ్యవస్థ పూర్తిగా క్షీణించిందని, పోలీసు శాఖ పటిష్టత లోపించిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయడం లేదని, శాంతిభద్రతలను కాపాడే రక్షణ వ్యవస్థ కుదేలైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉండేదని, నేరస్థులు చట్టానికి భయపడే వారని అన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..

# ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..

## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి చేసేలా కీలక నిర్ణయం
- ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై సలహా మండలి ఏర్పాటు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని ఆదేశం
- అత్యవసర సేవలు మినహా అన్నీ ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టీకరణ

హైదరాబాద్ పల్స్,అమరావతి

రాష్ట్రంలో వాహన రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వాహనం కొనుగోలు చేసిన చోటే రిజిస్ట్రేషన్ పూర్తిచేసేలా, వాహన డీలర్లనే అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం ద్వారా కేవలం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాలని, ప్రజలకు ఎలాంటి జాప్యం, ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను స్పష్టంగా ఆదేశించారు.



# తమిళ రాజకీయాల్లో కొత్తశకం

మొదటి పేజీ తరువాయి

అంశాలను ముందుకు తీసుకెళ్లింది. పెరియార్, కామరాజర్, అంబేద్కర్ ఆలోచనలను సమన్వయం చేస్తూ అన్ని వర్గాలను ఆకర్షించే ప్రయత్నం చేసింది.

ప్రధాన బలంగా ఫ్యాన్ బేస్?

విజయ్‌కు ఉన్న భారీ ఫ్యాన్ బేస్ ఈ ఎన్నికల్లో ప్రధాన బలం అయింది. సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్ మక్కల్ ఇయక్కం క్రమంగా శక్తిమంతమైన రాజకీయ క్యాడర్‌గా మారింది. రక్తదాన శిబిరాలు, విద్యా సహాయం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. యువత మద్దతు టీవీకే విజయానికి కీలకం. మొదటిసారి ఓటు వేసిన యువత పెద్దఎత్తున విజయ్‌కు మద్దతు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, విద్యా సంస్కరణలు, పారదర్శక పరీక్షా విధానం వంటి హామీలు వారికి ఆకర్షణీయంగా మారాయి. మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు కూడా సైలెంట్ ఓటును టీవీకే వైపు మళ్లించాయి.

ఓటర్లను ఆకట్టుకున్న విజయ్ వ్యక్తిత్వం

డిజిటల్ ప్రచారం కూడా పార్టీకి బలంగా పనిచేసింది. సోషల్ మీడియా వేదికల్లో విజయ్ అభిమానులు ముందుండి ప్రచారం నిర్వహించారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో ప్రజలకు చేరేలా చేశారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపింది. విజయ్ వ్యక్తిత్వం కూడా ఓటర్లను ఆకట్టుకుంది. సాధారణ జీవనశైలి, ప్రజల్లోకి వెళ్లి మమేకం కావడం, అభిమానులతో దగ్గర సంబంధం పెట్టుకోవడం వంటి లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి. అన్నాగా పిలిచే ఈ అనుబంధం ఓట్ల రూపంలో ప్రతిఫలించింది.అన్నాడీఎంకేలో విభజనలు, బలమైన నాయకత్వం లేకపోవడం కూడా టీవీకేకు కలిసి వచ్చింది. ఆ పార్టీ ఓటు బ్యాంక్‌లో పెద్ద భాగం విజయ్ వైపు మళ్లింది. అదే సమయంలో డీఎంకేపై ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత కూడా టీవీకేకు లాభించింది. మేనిఫెస్టో విషయంలో కూడా టీవీకే ప్రత్యేకత చూపించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానానికి బదులుగా, జిల్లాల వారీగా స్థానిక సమస్యలపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. రైతులు, మత్స్యకారులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రత్యేక పరిష్కారాలు సూచించింది.అభ్యర్థుల ఎంపికలో కూడా టీవీకే వినూత్న నిర్ణయాలు తీసుకుంది. రాజకీయ నేపథ్యం లేని విద్యావంతులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలకు అవకాశాలు ఇచ్చింది. అవినీతి మచ్చలేని క్లీన్ ఇమేజ్ ఉన్న అభ్యర్థులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచారు. మొత్తానికి, ప్రజల్లో మార్పు కోరికను అర్థం చేసుకుని, సరైన సమయంలో బలమైన ప్రత్యామ్నాయంగా ముందుకు వచ్చిన టీవీకే ఈ విజయాన్ని సాధించింది. ఈ ప్రభంజనం కేవలం తమిళనాడు రాజకీయాలనే కాదు, భవిష్యత్తులో జాతీయ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశముంది.

# ఆ పార్టీ పనైపోయిందన్న బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందించారు. కీలక రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకునే దిశగా కొనసాగుతోంది. ట్రెండ్స్ చూస్తుంటే అసోంను కమలం పార్టీ తిరిగి నిలబెట్టుకునేలా ఉంది. తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమిని విజయ్ పార్టీ చిత్తు చేసిందనే చెప్పవచ్చు. కేరళలో మాత్రమే కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ విజయం దిశగా దూసుకుపోతోంది.ఈ ఫలితాలపై సంజయ్ స్పందిస్తూ, ఐదు రాష్ట్రాల్లో వెలువడుతున్న ఫలితాలు దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాయని అభిప్రాయపడ్డారు. ఆ పార్టీ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని వ్యాఖ్యానించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తిరస్కరించినట్లు చెప్పారు. దేశ రాజకీయ ముఖ చిత్రం నుంచి ఆ పార్టీ కనుమరుగవుతోందని ఎద్దేవా చేశారు.మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన వంటి చారిత్రాత్మక బిల్లులను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని, అందుకే కాంగ్రెస్ కూటమి పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని పరిపూర్ణ నాయకుడిగా వారి పార్టీ వారే గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ కారణంగా కాంగ్రెస్ పాతాళానికి పడిపోవడం ఖాయమని అన్నారు.

# కేరళలో కాంగ్రెస్ గెలుపు..

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు ఎంతోమంది యూడీఎఫ్ మద్దతుదారులు, కేరళ ప్రజలు తనపై ఎంతో అభిమానం చూపించారని గుర్తు చేసుకుని రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి అధికంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా అభివృద్ధిని విశ్వసిస్తాయని పేర్కొన్నారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా దశాబ్ద కాలం పాటు అన్యాయాన్ని ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికాయని అన్నారు.కేరళలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రగతిశీల పాలన, ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. యూడీఎఫ్‌ను కేరళ ప్రజలు ఆదరించడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ అన్నారు. ప్రజలు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు.

# చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరం

మొదటి పేజీ తరువాయి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవిత స్పందించారు. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి కొత్త రాజకీయ శక్తులు అవసరమని తమిళ ప్రజలు నిరూపించారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు."ఉన్న వాళ్లతో విసిగిపోయాం. అధికార దాహార్తులతో వేసారిపోయాం. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి 'కొత్త రాజకీయ శక్తులు' అవసరమని దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపారు" అని ట్వీట్ చేశారు. కవిత కూడా పది రోజుల క్రితం తన కొత్త పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ శక్తుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని అభిప్రాయపడ్డారు.సాయంత్రం 4.30 గంటల సమయానికి టీవీకే పార్టీ 24 స్థానాల్లో నెగ్గి, 82 చోట్ల ఆధిక్యంలో ఉంది. అధికార డీఎంకే 13 స్థానాల్లో నెగ్గి, 58 సీట్లలో ముందంజలో ఉంది. అన్నాడీఎంకే 10 సీట్లు గెలుచుకుని, 46 స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది.

# ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..

మొదటి పేజీ తరువాయి

ఈ నిర్ణయంతో వాహనదారులు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పనుందిసోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందాలని, అందుకు అనుగుణంగా అధికారులు వినూత్న ఆలోచనలు చేయాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని మరింత పెంచాలని సీఎం సూచించారు. ఏఐని సమర్థంగా వాడుకునేందుకు నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఒక వర్క్‌షాప్ నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల పర్యవేక్షణకు మధ్యప్రదేశ్ డ్రోన్ వ్యవస్థను ఎలా వినియోగిస్తుందో అధ్యయనం చేసి, ఏపీలోనూ ఆ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.రాష్ట్రంలో తీవ్రమవుతున్న ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'అవేర్' సాంకేతికతను వాడుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వడదెబ్బ తగలకుండా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా, ప్రతి జిల్లా కలెక్టర్‌కు తక్షణ అవసరాల నిమిత్తం రూ.1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, బోర్ల మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల అమలు తీరును, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో 3 రోజులు, శాఖాధిపతులు (హెచ్ఓడీలు) 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు కాల్ సెంటర్ ద్వారా వివరాలు సేకరించాలని సూచించారు. అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టం చేశారు. చేపల వేట నిషేధం ముగిశాక, 'అవేర్' డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా లభించే ప్రాంతాల వివరాలను మత్స్యకారులకు తెలియజేయాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల నేపథ్యంలో సర్కార్ హై అలర్ట్..

మొదటి పేజీ తరువాయి

కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈదురుగాలులు, వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనన్ని తార్పాలిన్లు (పాలీథిన్ కవర్లు) సిద్ధంగా ఉంచాలి. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి' అని అన్నారు.

# బంగాల్ లో బీజేపీ గ్రాండ్ ఎంట్రీ

మొదటి పేజీ తరువాయి

బంగాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.బంగాల్‌లో బీజేపీ ప్రభంజనానికి ప్రధాన కారణం టీఎంసీ ప్రభుత్వంపై పెరిగిన ప్రజా వ్యతిరేకత. 15 ఏళ్ల పాలనలో కింది స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు వచ్చిన అవినీతి ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి. ముఖ్యంగా స్కూల్ సర్వీస్ కమిషన్ ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం, రేషన్ పంపిణీ లోపాలు, బొగ్గు, ఇసుక అక్రమ రవాణా ఆరోపణలు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. కొందరు మంత్రులు, కీలక నేతల ఇళ్లలో భారీ మొత్తంలో నగదు స్వాధీనం కావడం, మధ్యతరగతి, చదువుకున్న వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ వ్యతిరేకతను బీజేపీ సమర్థంగా తనవైపు తిప్పుకోవడంలో సఫలమైంది.మమతా బెనర్జీకి అండగా నిలిచే మహిళలు ఈ ఎన్నికల్లో మాత్రం దూరమయ్యారు. సందేశ్‌ఖాలీ ఘటనల్లో మహిళలపై జరిగిన దాడులు, భూకబ్జాల ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. అలాగే కోల్‌కతాలో ఆర్.జి.కర్ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలి హత్యాచార ఘటనపై ప్రభుత్వం స్పందించిన తీరు విమర్శలకు దారి తీసింది. మహిళల భద్రతలో ప్రభుత్వం విఫలమైందన్న భావన బలపడింది. 'లక్ష్మీ భండార్' వంటి పథకాలు ఉన్నప్పటికీ, ఈ అసంతృప్తి మహిళలను బీజేపీ వైపు మళ్లించింది.రాజకీయంగా బీజేపీకి లాభించిన మరో కీలక అంశం హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ. టీఎంసీ మైనార్టీలను ప్రసన్నం చేసుకునే రాజకీయాలు చేస్తోందన్న బీజేపీ ప్రచారం గ్రామీణ స్థాయిలో బలంగా చొచ్చుకుపోయింది. పౌరసత్వ సవరణ చట్టం అమలు ముఖ్యంగా బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మతువా సమాజం, ఇతర శరణార్థుల్లో బీజేపీపై విశ్వాసాన్ని పెంచింది. నదియా, ఉత్తర 24 పరగణాలు, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పౌరసత్వం కల నెరవేరుతుందన్న ఆశ బీజేపీకి ఓటు బ్యాంక్‌గా మారింది. అదే సమయంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపింది. నకిలీ ఓట్ల తొలగింపు, పారదర్శకత పెంపు వల్ల నిజమైన ఓటర్లే పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొన్నారు. రికార్డు స్థాయిలో నమోదైన ఓటింగ్ శాతం మార్పుకు సంకేతంగా నిలిచింది.ప్రతిపక్ష పార్టీల బలహీనత కూడా బీజేపీకి కలిసి వచ్చింది. వామపక్షాలు, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయాయి. టీఎంసీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు ఈ పార్టీలకు కాకుండా నేరుగా బీజేపీకి మద్దతు ఇచ్చారు. ఫలితంగా ప్రతిపక్ష ఓటు చీలిక జరగకుండా బీజేపీకి ఏకపక్ష లాభం దక్కింది. టీఎంసీని ఓడించగల ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీనే అన్న భావన ప్రజల్లో బలపడింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం కూడా బీజేపీకి మేలు చేసింది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్న సందేశాన్ని బలంగా తీసుకెళ్లింది. ప్రధాని నరేంద్ర మోదీ పలు సభల్లో బీజేపీ పాలిత రాష్ట్రాల అభివృద్ధిని బంగాల్‌తో పోల్చుతూ చేసిన ప్రసంగాలు ఓటర్లపై ప్రభావం చూపాయి.బంగాల్‌లో బీజేపీ నాయకత్వం ఈసారి గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. విపక్ష నేత సువేందు అధికారి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేశారు. ఒకప్పుడు టీఎంసీలో కీలక నేతగా ఉన్న ఆయన, ఆ పార్టీ బలహీనతలను బాగా అర్థం చేసుకుని వ్యూహాలు రచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ నాయకత్వం బూత్ స్థాయి వరకు పర్యవేక్షణ చేయడం పార్టీ యంత్రాంగాన్ని చురుకుగా మార్చింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారంలో పాల్గొని కేడర్‌లో ఉత్సాహాన్ని పెంచారు. మమతా బెనర్జీ లక్ష్యంగా మోదీ చేసిన భావోద్వేగ ప్రసంగాలు కాషాయ క్యాడర్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. మొత్తం మీద ప్రజా వ్యతిరేకతను అంచనా వేయడంలో టీఎంసీ విఫలమైంది. అవినీతి కుంభకోణాలు, మహిళల భద్రతపై ఆందోళనలు తృణమూల్ ఓటమికి ఒక ఎత్తైతే క్షేత్ర స్థాయిలో పక్కా వ్యూహంతో అడుగులు వేయడం బీజేపీకి చరిత్రాత్మక విజయాన్ని అందించింది.

# హజ్ యాత్రికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, మే 04: తెలంగాణ ప్రభుత్వం హజ్ యాత్రికులకు గుడ్ న్యూస్ తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో హజ్ యాత్ర ఖర్చులు భారీగా పెరిగాయి. ఈ అదనపు భారాన్ని పేద ముస్లిం సోదరులపై పడకుండా, ఆ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హజ్ యాత్రికులకు అదనంగా అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 7 వేల మంది హజ్ యాత్రికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ముస్లిం యాత్రికులకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనాన్ని ఇస్తుంది. ముస్లిం సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రంలోని హజ్ యాత్రికులు, మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# క్రైమ్‌లో బీహార్, ఉత్తరప్రదేశ్‌లాగా తెలంగాణ తయారైంది

మొదటి పేజీ తరువాయి

'తెలంగాణలో శాంతి భద్రతలు పట్టు తప్పాయి. సీసీ కెమెరాలు పని చేయడం లేదు, రక్షణ వ్యవస్థ క్షీణించింది. రాష్ట్రంలో తుపాకులతో కాల్పులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఏం చేస్తోంది. కరీంనగర్‌లో పట్టపగలు దాడులు జరిగినా.. ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం. బాధితులను పరామర్శించడానికి కూడా ఎవరూ రాలేదు. దోచుకో, దాచుకో అన్నట్లుగా రాష్ట్రంలో నేరస్థులకు ప్రభుత్వం ఫ్రీ హ్యాండ్ ఇచ్చిందా?. కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నట్లే.. దొంగలను కూడా దోచుకోమంటున్నారా? ప్రతిపక్షాలను అరెస్ట్ చేయడంపై ఉన్న శ్రద్ధ, ప్రజలను కాపాడడంలో లేదా? శాంతిభద్రతలను గాడిలో పెట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. నేరాల నియంత్రణపై తక్షణమే దృష్టి సారించాలి' అని అన్నారు.

# కేంద్రంలో ఎన్డీఏ హవా..

## తెలంగాణపై మోదీ ఫోకస్: ఎంపీ ధర్మపురి అరవింద్

మొదటి పేజీ తరువాయి

హనుమకొండ, మే 04: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన ఘన విజయం తర్వాత విపక్షాల్లో వణుకు మొదలైందని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. హనుమకొండలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2028 అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేసేందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న హైదరాబాద్ వస్తున్నారని చెప్పారు. లక్ష మందితో ఈ భారీ సభ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగనుందన్నారు. తెలంగాణలో కూడా ఎస్ఐఆర్అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. 'వచ్చే రెండు రోజులు కేసీఆర్‌కు టీవీని దూరంగా ఉంచండి, లేదంటే ఆయనకు గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కొందరికి పార్టీలు పెట్టడం, డబ్బులు వసూలు చేయడం బిజినెస్‌గా మారింది. కేసీఆర్‌తో ఎలాంటి పొత్తులూ ఉండవు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రెండేళ్లు నాన్చి సీబీఐకి అప్పగించారు. సీబీఐ తన పని తాను చేసుకుపోతుంది. తెలంగాణలో ఆస్తులు అమ్ముకుంటే తప్ప ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చే పరిస్థితి లేదు. ఇక రాష్ట్రంలో అభివృద్ధి పనుల గురించి ఏం మాట్లాడతాం. సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ అంటున్నారు.. వాస్తవానికి ఆ బియ్యం ఇస్తుంది నరేంద్ర మోదీనే. కేసీఆర్ పెట్టిన పంగనామాలను రేవంత్ రెడ్డి కంటిన్యూ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైంది' అని అన్నారు.

# డ్వాక్రా భవన నిర్మాణానికి భూమి పూజ

**ప్రజా ప్రభుత్వం లోనే డ్వాక్రా మహిళకు రుణాలు**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, శంకరపట్నం:** మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం ముత్తారం, ధర్మారం,ఆముదాలపల్లి లో ఆయా గ్రామ సర్పంచ్ లు మారలేని రాజయ్య, చింతిరెడ్డి పద్మ,తాళ్లపల్లి మొగిలి ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ డ్వాక్రా భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా గ్రామలలో డ్వాకా మహిళల కోసం రూ.10 లక్షలతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాలకు గతంలో ప్రభుత్వాలు తక్కువ రుణాలు ఇచ్చేవన్నారు. ప్రజా ప్రభుత్వంలో పెద్ద మొత్తంలో రుణాలు ఇస్తుందని తెలిపారు. మహిళలను రుణాల సద్వినియోగం చేసుకుని వ్యాపారాలు చేసి ఆర్థికాభివృద్ధి సాధించాలని తెలిపారు. అనంతరం మొలంగూరులో గత ఐదు సంవత్సరాలుగా వేసవికాలంలో బాటసారులకు, గ్రామ ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు వెలుగునీడ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మోరే విజయ గణేష్ లు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ హాజరై అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఐదు సంవత్సరాలుగా ఉచిత సేవ అందిస్తున్న మోరే విజయ గణేష్ దంపతులను దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ మల్లేశం, మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,టిపిసిసి సభ్యులు



బత్తిని శ్రీనివాస్ గౌడ్, మెట్పల్లి ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గొట్టే మధు, జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బండారి తిరుపతి, ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, కనకం రవీందర్, దేవపురి కిష్టయ్య, ఓదేలు, దుర్గం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అవసరానికి మించి రసాయనాలు వాడి భూమి ఆరోగ్యాన్ని దెబ్బతీయొద్దు

**శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తేనే రైతులకు అధిక దిగుబడి, ఆదాయం**

**మారుతున్న కాలానికి అనుగుణంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలనే వేయాలి**

**యువత వ్యవసాయ రంగంపై ఆసక్తి పెంచుకుని దేశానికి వెన్నుముకగా నిలవాలి**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

చుంచుపల్లి : నేల పరీక్షలతోనే లాభదాయకమైన సాగు సాధ్యమవుతుందని, ప్రతి రైతు తన భూమి స్వభావాన్ని తెలుసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చుంచుపల్లి మండల పరిధిలోని ఎస్‌సీబీ నగర్ రైతు వేదికలో సోమవారం నిర్వహించిన "రైతు మహోత్సవం - రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాస్త్రవేత్తలతో చర్చించి భూమిలోని ఖనిజాల స్థితి, పీహెచ్ విలువలు, నేల స్వభావం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రైతు ఉద్దేశించి మాట్లాడుతూ... మనిషికి రక్తపరీక్షలు ఎంత అవసరమో, భూమికి కూడా పరీక్షలు చేసి దాని ఆరోగ్యాన్ని కాపాడటం అంతే ముఖ్యమని వివరించారు. భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకుంటేనే రైతులకు కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందన్నారు. సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, ముఖ్యంగా అవసరానికి మించి యూరియా, ఇతర రసాయనాల వినియోగాన్ని పరిమితం చేయాలని సూచించారు. మార్కెట్లో ఏ పంటకు డిమాండ్ ఉందో గమనించి అవే పంటలు సాగు చేయాలని, సాగునీటిని ఆదా చేస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా ప్రకృతిని కాపాడుతూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించవచ్చని తెలిపారు. ఏడు రోజుల పాటు సాగే ఈ అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి




ప్రాధాన్యత మరింత పెరుగుతుందని, రైతుల పిల్లలు కూడా ఈ వృత్తిపై మక్కువ పెంచుకుని ఆధునిక పద్ధతులతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. శాస్త్రం తోడైతేనే రైతు భవిష్యత్తు బలంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గణేష్ చౌహాన్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నవ్వుల దినోత్సవంలో డాక్టర్ తోకల రమేష్‌కు ఘన సత్కారం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04 భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

అశ్వాపురం: నవ్వుల ద్వారా సమాజంలో ఆనందాన్ని పంచే ఉద్దేశంతో భాషా సాంస్కృతిక శాఖ - తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో మొగిలి ఎంటర్టైన్మెంట్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ నవ్వుల దినోత్సవం-2026 వేడుకలు ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. తోకల రమేష్ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయన సేవలను గుర్తించి, "ఆనందోబ్రహ్మ పురస్కారం- 2026 " అందజేసి డాక్టర్ తోకల రమేష్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటులు, నవ్వుల రారాజు, మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ నాయుడు సత్యనారాయణ గారు స్వయంగా డాక్టర్ రమేష్ కి పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో యిమ్మడి సిల్వర్ గ్రూప్ చైర్మన్ శ్రీ యిమ్మడి రమేష్, ప్రముఖ కవి హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు కళారత్న మల్లం రమేష్, కన్వీనర్ మొగిలి గుణకర్, పలువురు ప్రముఖులు, సాంస్కృతిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అంతా నవ్వులతో, హాస్యంతో నిండిపోయి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రసంగాలలో నవ్వు మనసుకు ఔషధమని, జీవితం లో ఒత్తిడిని తగ్గించే శక్తి కలిగినదని వక్తలు పేర్కొన్నారు.సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ తోకల రమేష్, ప్రజల్లో ఆనందాన్ని పంచడంలో తనదైన గుర్తింపును సాధించారు. ఆయనకు లభించిన ఈ గౌరవం సమాజానికి ఆయన అందించిన సేవలకు



ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, తాను పొందిన గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజానికి సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

# బెంగాల్ ఫలితాల్ని ఎప్పుడూ మర్చిపోం..!

## మోడీ కీలక వ్యాఖ్యలు..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సెంట్రల్ డెస్క్ :**

ఇవాళ వెలువడిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఓ ఎత్తు.. పశ్చిమ బెంగాల్లో బీజేపీ విజయం మరో ఎత్తుగా మారింది. ముఖ్యంగా బెంగాల్లో తొలిసారి గెలిచిన బీజేపీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో కాషాయ పార్టీ కార్యకర్తలు సంతోషంలో మునిగిపోయారు. ఇదే క్రమంలో ప్రధాని మోడీ సహా పలువురు ప్రముఖులు కూడా స్పందిస్తున్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ లో తన సంతోషం పంచుకున్నారు.పశ్చిమ బెంగాల్‌లో కమలం వికసించింది అంటూ ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. 2026 పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికలు చిరకాలం గుర్తుండిపోతాయని ఆయన తెలిపారు. ప్రజాశక్తి గెలిచిందని, బీజేపీ సుపరిపాలన రాజకీయాలు విజయం సాధించాయని మోడీ పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ప్రతి ఒక్కరికీ ఆయన నమస్కారాలు తెలిపారు. ప్రజలు బీజేపీకి అద్భుతమైన విజయం ఇచ్చారన్నారు.పశ్చిమ బెంగాల్ ప్రజల కలలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి మా పార్టీ సాధ్యమైనదంతా చేస్తుందని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాలకు అవకాశాలు, గౌరవం కల్పించే ప్రభుత్వాన్ని తాము అందిస్తామని మోడీ తెలిపారు.



మరోవైపు ఇవాళ సాయంత్రం ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో భారీ సంబరాలకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ సహా కీలక నేతలంతా హాజరు కాబోతున్నారు.

# సీనియర్ సిటిజన్స్ యాక్ట్ అమలు చేయాలిని ఆర్డీవోకు వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** సీనియర్ సిటిజన్స్ యాక్ట్--2007ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ ఆర్డీవో కృష్ణారెడ్డిని కోరారు. సోమవారం భువనగిరి రెవెన్యూ అధికార కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తొలి దరఖాస్తుగా ఆయన వినతి సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..... వృద్ధులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబ సభ్యుల ఆదరణ లేక బాధలు అనుభవిస్తున్నారని చెప్పారు. ఆర్డీవో ఇచ్చే ఆదేశాలను అమలు చేయని వారిపై పోలీసులతో కేసులు నమోదు చేయాలని కోరారు. అలాగే ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించి, పెండింగ్ కేసులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆదేశాలు అమలు కాకపోతే మండల తహసీల్దార్ లేదా ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజావాణిలో తొలి దరఖాస్తు సమర్పించిన వెంకటేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ రాధా, తహసీల్దార్లు జగన్, శ్యాం సుందర్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సుమన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం, అభివృద్ధి పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం

**మండల వ్యవసాయ అధికారి వెంకటేష్**



**హైదరాబాద్ పల్స్, మే 04, శంకరపట్నం:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రైతు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్ తెలిపారు. మానకొండూరు నియోజకవర్గంలో శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ తో కలిసి ఆయన ప్రారంభించారు. వ్యవసాయ శాఖతో పాటు ఉద్యానవన, నీటిపారుదల, మత్స్య,విద్యుత్, పశుసంవర్ధక శాఖలు, బ్యాంకుల సమన్వయంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అధికారులు నేరుగా రైతులను కలిసి సమస్యలకు పరిష్కారం చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్రవంతి,రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో బారేగూడలో చలివేంద్రం ఏర్పాటు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలోని బారేగూడ మెయిన్ రోడ్డులో శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభమైంది. జ్యోతిరావు పూలే - సావిత్రీబాయి పూలే విగ్రహాల సమీపంలో ఏర్పాటైన ఈ చలివేంద్రాన్ని యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తూమోజు వెంకటేష్ గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు.పెరుగుతున్న వేసవి తాపం నేపథ్యంలో వాహనదారులకు, బాటసారులకు స్వచ్ఛమైన చల్లటి నీరు అందించాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్లే శ్రీనివాస్ తెలిపారు. ప్రతిరోజూ నిరంతరం మంచినీరు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షుడు నీకోడే సందీప్, యూత్ సలహాదారు ఎద్దు ప్రకాశ్, కార్యదర్శి మోర్లే రవి, గ్రామ పెద్దలు మోర్లే రామయ్య, గ్రామస్థులు శ్రీనివాస్, మధుకర్, యూత్ సభ్యులు మోహన్, సాయి తిరుపతి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ నితిక పంత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 14 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు

## బీజేపీకి మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించిన సందర్బంగా సుచిత్ర ఎక్స్ రోడ్‌లో సంబరాలు



**కుత్బుల్లాపూర్, మే 04, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
భరత్ దేశం లో మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర ఎక్స్ రోడ్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుతూ విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూగా జయశ్రీ , మెడ్చల్ అర్బన్ జిల్లా జనరల్ సెక్రటరీ గిరివర్ధన్ రెడ్డి మరియు ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇప్పటి విజయంతో బీజేపీ మరింత బలపడింది. వచ్చే లక్ష్యం తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని సాధించడం. అందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఇక రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని వారు పేర్కొన్నారు. అలాగే రాబోయే మే 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు రానున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభ జనాగ్రహ సభను విజయవంతం చేయాలని, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై దీన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే లక్ష్యం ప్రతి కార్యకర్త శ్రమించాలి.

## జిల్లా అటవీ అధికారిగా సిహెచ్ బాలమణి బాధ్యతలు స్వీకరణ





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి (డి ఎఫ్ ఓ) సి హెచ్. బాలమణి, ఐ ఎఫ్ ఎస్ కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ సిహెచ్ బాలమణి మాట్లాడుతూ, అటవీ సంరక్షణ, వృక్షారోపణ కార్యక్రమాలు మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, అటవీ శాఖ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా అటవీ సంపదను కాపాడేందుకు మరియు అభివృద్ధి చేసేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నిరంతరం పొంగి పొర్లుతున్న వెర్ధ నీరు పై స్పందన ఎక్కడ : లక్ష్మణ్ యాదవ్




**కుత్బుల్లాపూర్, మే 04, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
దుండిగల్ సర్కిల్ 59 పాండవ అపార్ట్మెంట్ ఎదురుగ గాయత్రి నగర్ లో నిరంతరం పొంగి పొర్లుతున్న డ్రైనేజీ నీరు ప్రజలకు త్రివ ఇబ్బందులకు గురిచేస్తుంది వాటి నుంచి వచ్చె దురువాసనకు భరించలేక పోతున్నాము అని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇక్కడ ఉన్న లీడర్లు ఎందుకు ఉన్నారు వారి చుట్టూ బాగుంటే చాలు మిగితా వాళ్ళ సంగతి మాకు ఎందుకు అన్నట్లు ఉంది వారి వేవహారం దయచేసి రోడ్లు డ్రైనేజిలు సంబంధిత అధికారులతో చేర్చించి వీటిని బాగు చేయించండి అని కాలనీ వాసులు అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్



యాదవ్ మాట్లాడుతూ ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రజల కళ్ళు మొక్కుతారు గెలిచిన తరువాత నువ్వు ఎవరో నేను ఎవరో అంటూ మొకం చాటువేస్తారు. ఎన్ని రోజుల నుండి చెప్తున్నాం అధికారులకు, లీడర్లకు మా గోస పట్టించుకోరా ఇంకా ఎన్నాళ్లు ఈ మురుగు వాసన పీల్చేలి అని ప్రజల తరుపున నేను అడుగుతున్నాను అని అన్నారు.

## అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠా అరెస్ట్.. భారీగా నగదు, ఆయుధాలు స్వాధీనం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా పోలీసులు అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠాను పట్టుకుని పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు లక్షల రూపాయల నగదు, ఒక తుపాకి రెండు బుల్లెట్లతో, ఒక గాలి తుపాకి, రెండు కత్తులు, ఆరు చేతి దూరవాణులు, ఒక టిప్పర్ వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా పోలీసు అధికారి పరితోష్ పంకజ్ వెల్లడించారు. నారాయణఖేడ్ పట్టణంలోని మనూర్ కూడలి వద్ద జరిగిన వాహన దొంగతనం కేసు దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాలు నిఘా పెట్టి అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని పట్టుకుని విచారించగా, వారు అంతర్రాష్ట్ర స్థాయిలో వాహన దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాకు చెందిన వారని తేలింది. విచారణలో తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా వాహన దొంగతనాలు చేసినట్లు వారు ఒప్పుకున్నారు. ఒక రాష్ట్రంలో వాహనాలను దొంగిలించి మరో రాష్ట్రంలో విక్రయిస్తూ పోలీసులను తప్పుదోవ పట్టించే విధంగా నేరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. ఇప్పటివరకు మొత్తం పదకొండు కేసుల్లో తమ ప్రమేయం ఉన్నట్లు నిందితులు అంగీకరించారని, అరెస్టు చేసిన వారిని న్యాయస్థాన ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. ఈ కేసును ఛేదించిన ప్రత్యేక దర్యాప్తు బృందం, నారాయణఖేడ్ పోలీసు సిబ్బందిని జిల్లా పోలీసు అధికారి అభినందించారు.

## ప్రజల సహకారంతో సెన్సెస్ పూర్తి చేయాలి



**జమ్మికుంట, మే 04 ( హైదరాబాద్ పల్స్):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న సెన్సెస్ నమోదు కార్యక్రమానికి ట్రైనర్ లకు శిక్షణ చివరి రోజు కావడంతో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ గణాంక అధికారి కిషన్ రావు సోమవారం శిక్షణ తీసుకుంటున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సెన్సెస్ వివరాలలో పొందుపర్చిన ప్రతి అంశాన్ని నింపాలని ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం పూర్తవుతుందని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు ఈ సర్వే పూర్తి చేసి అందించాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్ టిపిఎస్ రాజ్ కుమార్ టిపిబివో దీపిక ల సహకారంతో ఈ సర్వే విజయవంతం చేయాలన్నారు. ఈ సర్వే ఎటువంటి సందేహాలు వచ్చిన నివృత్తి చేసుకొని మొత్తం అంశాలను నమోదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రజలు ఈ సర్వే పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో పలువురు ట్రైనర్లు ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయింది

### తెలంగాణలో కూడా త్వరలో అధికారంలోకి వస్తాం
### ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ అధ్యక్షతన స్థానిక ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, రైతులు, యువత, మహిళలను మోసం చేశాయని ఆరోపించారు. వడ్ల కొనుగోళ్లలో జాప్యం చేసి రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. రైతుబంధు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకొస్తోందని, అది 'ఎన్నికల బంధు'గా మారిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభంజనం కొనసాగుతోందని, తెలంగాణలో కూడా త్వరలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ బీజేపీ అధికార ప్రతినిధి తాడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు సభకు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, తుమ్మల మురళీధర్ రెడ్డి, మాయ దశరథ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువలో ప్రజావాణి సేవలు: కలెక్టర్ ప్రతీక్ జైన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లాలో ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం పొందాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ప్రజావాణితో పాటు సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ల ప్రజావాణి నిర్వహించబడుతుండగా, నారాయణఖేడ్ మరియు జహీరాబాద్ డివిజన్ కేంద్రాలలోని సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయాల్లో కూడా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని తెలిపారు. అందిన ఫిర్యాదులను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసి 30 రోజులలోపు పరిష్కరించాలని, ఆలస్యం జరిగితే కారణాలను నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 134 ఫిర్యాదులు అందగా, కలెక్టరేట్‌కు 57, సంగారెడ్డి డివిజన్‌కు 29, ఆందోల్‌కు 2, నారాయణఖేడ్‌కు 24, జహీరాబాద్‌కు 22 ఫిర్యాదులు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిలువ నీడ లేక బస్సుల కోసం పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు




**కుత్బుల్లాపూర్, మే 04, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
గండిమైసమ్మ నుండి మెదక్ వెళ్లే దారిలో ప్రయాణికులకు నిలువ నీడ లేకుండ పోయింది ఎండ తీవ్రతకు దాహది త్రిర్చే వారుకూడా లేకుండా పోయారు బస్ షెల్టర్ లేక రోడ్లపై నిల్చొని బస్సుల కోసం తాము వెళ్లే మార్గానికి ఎప్పుడు చేరుతమో అని ఎదురు చూపులు చూస్తూ దప్పికను సైతం ఓర్చుకుంటూ ఆలా నిలబడిపోయారు ఎవరైనా బస్సు షెల్టర్ నిర్మించి ప్రయాణికులకు సహాయం చేయండి ఎండకాలం దాహం తీర్చే విదంగా ఒక చలివేంద్రం ఏర్పాటు చేయండి అని కొంతమంది ప్రయాణికులు కోరారు

# దేశం తీర్పు స్పష్టం ఎన్డీఏ విజయం...

## రానున్న రోజుల్లో తెలంగాణలో కమలం వికాసం ఖాయం

### బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి



**జమ్మికుంట, మే 04( హైదరాబాద్ పల్స్):**
జరిగిన ఎన్నికల ఫలితాల్లో పశ్చిమ బెంగాల్ అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి సాధించిన ఘన విజయం దేశవ్యాప్తంగా ప్రజల విశ్వాసానికి నిదర్శనమని బీజేపీ నాయకులు మట్ట పవన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతు తెలుపుతూ ఎన్డీఏకు ఘన విజయం అందించారని అన్నారు ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో వచ్చిన ఫలితాలు ప్రజల్లో మార్పు కోసం ఉన్న ఆశలను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఇక ఇదే తరహాలో రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా కమలం వికసించబోతుందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ విధానాలు ప్రధాని నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం రోజు రోజుకూ పెరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మార్పు ప్రారంభమైంది. తెలంగాణలో కమలం వికసించడం ఖాయం అని తెలిపారు. తెలంగాణలో కూడా కమలం వికసించడం ఆపలేరుఇది ప్రజల సంకల్ప ఇది భవిష్యత్ దిశ అని మట్ట పవన్ రెడ్డి అన్నారు. ప్రధానినాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి దిశగా సాగుతుందని అదే అభివృద్ధిని తెలంగాణలో కూడా తీసుకురావడం బీజేపీ లక్ష్యమని తెలిపారు.

# రాజపేటలో బిజెపి నాయకుల సంబరాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పశ్చిమ బెంగాల్ లో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సోమవారం రాత్రి రాజపేట మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి, మోడీ చిత్ర పటానికి పాల అభిషేకం చేసారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, మండల మాజీ అధ్యక్షులు కాయితి బాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి ,రాజపేట పట్టణ అధ్యక్షులు సాదనబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ 'మోడీ'మయం.. బీజేపీ స్పెషల్ మ్యాప్ రిలీజ్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సెంట్రల్ బ్యూరో:** భారతదేశ రాజకీయ పటంలో కాషాయం మరింత విస్తరిస్తోంది. పశ్చిమబెంగాల్?లో అధికారంలోకి రావాలన్న బీజేపీ చిరకాల కోరిక ఇన్నాళ్లకు నెరవేరే దిశగా ఫలితాల్లో కమలం పార్టీ జోరు కనబరుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి బెంగాల్ గడ్డపై అఖండ విజయం నమోదు చేసుకోబోతోంది. ఇటువంటి తరుణంలో ఆ పార్టీ తమ 'ఎక్స్' ఖాతాలో ప్రత్యేక పోస్ట్ చేసింది. కాషాయం బెంగాల్ ను చేరిందని, ఇక భారత్ అంతా 'మోడీమయం' అని రాసుకొచ్చింది. ఈ సందర్భంగా బీజేపీ, దాని మిత్రపక్షాలు అధికారం కలిగిన రాష్ట్రాలతో కూడిన ప్రత్యేక భారత మ్యాప్‌ను పంచుకుంది. 'ఢిల్లీ నుంచి బెంగాల్ వరకు ఇది కేవలం విస్తరణ మాత్రమే కాదు. ప్రగతిపథంలో సాగేందుకు దేశ ప్రజలు మాపై చూపించిన విశ్వాసానికి ప్రతీక. నార్త్ టు నార్త్ ఈస్ట్ వరకు మార్పు కొనసాగుతోంది. ఈ ప్రయాణంలో పశ్చిమ బెంగాల్ అనే అతిపెద్ద అధ్యాయం చేరింది. మనమంతా కలిసి 2047 లోగా వికసిత్ భారత్?ను నిర్మిద్దాం అని పిలుపునిచ్చింది.

**ఆ 9 మినహా దేశమంతా కాషాయమే:**
ప్రస్తుతం దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో బీజేపీ మరియు దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్నాయి. ఈ విషయాన్ని బీజేపీ తన ఎక్స్ ఖాతాలో చూపించింది. ఈ మ్యాప్ ప్రకారం తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఝార్ఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, మిజోరంలో మినహా మిగతా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్డీయే కూటమినే అధికారంలో కొనసాగుతున్న విషయాన్ని స్పష్టం చేసింది.

# ప్రభుత్వ భూమిని సర్వే చేసి కాపాడండి మహాప్రభో...!

## కోడిచర్ల తండా వార్డు సభ్యులు ఆవేదన

**హైదరాబాద్ పల్స్, మే 04, షాద్నగర్ :**
కబ్జాకు గురి అయిన ప్రభుత్వ భూమిని 260 సర్వే చెసి గ్రామ పంచాయతీకీ అప్పచెప్పాలని కోడిచర్ల తండా డిప్యూటీ సర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. కొత్తూరు మండల పరిధిలోగల కోడిచర్ల తండా గ్రామ శివారులోని 260 సర్వే నెంబర్ల ఒక ఎకరా ఒక గుంట భూమిని వెంచర్ వారు ఆక్రమించి ప్లాట్లను విక్రయిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని వారి నుండి భూమిని విడిపించాలని కొత్తూరు తహసిల్దార్ కు కోడిచర్ల తండా డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు వినతి పత్రం అందజేశారు. కోడిచర్ల తండా గ్రామ పంచాయతీకీ చెందిన వార్డు సభ్యులు చేసిన ఫిర్యాదు కోడిచెర్ల తండా గ్రామపంచాయతీలో సర్వే నంబర్ 260 లో ప్రభుత్వ భూమికి అనుకొని నిర్మాణం అవుతున్న వెంచర్ నిర్వహకులు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని సర్వే చేసి హద్దురాళ్లలో గుర్తించాలని గతంలో రెవెన్యూ అధికారులకు కలెక్టర్ కి ఎమ్మార్వో కి ఆర్ఐ అధికారులకు గ్రామపంచాయతీ డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్, వార్డు సభ్యులు బిచ్య నాయక్, లలిత భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్, వినోద్ నాయక్ లు ఫిర్యాదులు చేశారు. అయినప్పటికి ఇప్పటి వరకు సర్వే పూర్తి చేయలేదు. ఇప్పటికైనా మీసమక్షంలో ఎమ్మార్వో సమక్షంలో సర్వే చెసి ఒక ఎకర ఒక గుంట సర్వే చెసి గ్రామ పంచాయతీకీ అప్పచెప్పాలని అదే విదంగా ప్రభుత్వ భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారి కబ్జా నుంచి ప్రభుత్వ భూమి అయినా ఒక ఎకరా ఒక గుంట ఎకరాలను విడిపించి గ్రామ పంచాయతీకి న్యాయం చేయాలని కోడిచర్ల తండా వార్డు సభ్యులు మనవి చేశారు.



# మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం రావడంతో గాంధీ చౌరస్తాలో బిజెపి శ్రేణులు సంబురాలు

## బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో

**జమ్మికుంట, మే 04 ( హైదరాబాద్ పల్స్):**
జమ్మికుంట పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొలకాని రాజు ఆకుల రాజేందర్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ అస్సాం రాష్ట్రంలో మూడు సార్లు పుదుచ్చేరి లో రెండవ సారి అధికారాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తొలిసారిగా బిజెపి పార్టీ రెండు వందల సీట్లతో అధికారాన్ని దక్కించుకున్న సందర్భంగా ఐదు రాష్ట్రాల్లో బీజేపీ కి ఓటు వేసిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బంగ్లాదేశ్ రోహ్యింగాల దొంగ ఓట్లతో గెలిచిన మమతాబెనర్జీ స్థానిక ప్రజలను హిందు కుటుంబాల పై దాడులు చేస్తూ అభివృద్ధి కుంటుపడిందని మమతా బెనర్జీ పాలనతో విసిగిపోయిన ప్రజలు నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలనను నమ్మి బిజెపి కి పట్టం కట్టారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాసకోటి గణేష్ ఆడువాల శ్రీధర్ రాజేష్ ఠాకుర్ నిరూపరాణి కేస స్వరూపగుర్రం పరుశురాం రాకేష్ ఠాకూర్ ఆకుల తిరుపతి పోచయ్య రాయబారపు సురేష్ కొండ్లే నగేష్ గంగాభవాని ఇటుకాల స్వరూప శ్రీవర్తి ప్రవీణ్ కనుమల్ల లక్ష్మి సులోచన యాంసాని సమ్మయ్య ఎదులాపురం అశోక్ పంజాల అనిల్ అప్పాల రవిందర్ పోడేటి అనిల్ వెంకట్రాజం ఉడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# క్షుద్ర పూజలు కలకలం... ఇలాంటి మూఢనమ్మకాలు ప్రజలు నమ్మవద్దు

**మూఢనమ్మకాలను నమ్మకండి, భూత వైద్యుల చేత మోసపోకండి**
**ఇలాంటి ఆశాస్త్రీయమైన మూఢనమ్మకాలకు ప్రజలు భయపడొద్దు**
**బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు**

**జమ్మికుంట, మే 04, (హైదరాబాద్ పల్స్):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి నుండి శ్రీరాములపల్లి మడిపల్లి కి వెళ్లే మూడు దారులలో ఆదివారం అర్ధరాత్రి భూత వైద్యులచే స్టార్ ఆకారంలో ముగ్గు పోసి పసుపు కుంకుమ నిమ్మకాయలు న్యూస్ పేపర్ తో మనిషి ఆకారంలో తయారు చేసిన బొమ్మ. ఒక రూపాయి బిళ్ళ ముగ్గు పోసి పూజలు నిర్వహించినట్లు ఆనవాళ్లు కనిపించడంతో ఆ ప్రాంతంలో నుండి వెళ్లే ప్రజలు భయభ్రాంతులకు గురై ఘటన స్థలం చూసి భయంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని స్థానికుల సమాచారం అందుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అశాస్త్రీయమైన పద్ధతులను అవలంబిస్తూ ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలు అనారోగ్య సమస్యలకు గురైన పేద మధ్యతరగతి వారు భూత వైద్యులను ఆశ్రయించి వారికి వేలాది రూపాయల డబ్బులు చెల్లించి ఇలాంటి చేతబడులు కూడళ్ల వద్ద దింపి పోయడాలు చేయడం అజ్ఞానమని అన్నారు. ఆర్థిక పరిస్థితులు బాగు లేకుంటే కష్టించి పనిచేస్తే డబ్బులు వస్తాయని అనారోగ్యానికి గురైతే శాస్త్రీయ పద్ధతులలో హాస్పిటల్స్ కెళ్ళి డాక్టర్లకు చూపించుకొని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి ఆశాస్త్రీయమైన మూఢనమ్మకాలకు ప్రజలు భయపడకూడదని నిర్భయంగా బ్రతికే విధంగా జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం పేపర్ తో తయారు చేసిన బొమ్మను కాల్చి కట్ చేసిన నిమ్మకాయలను అక్కడినుండి తీసివేసి ముగ్గు పసుపు కుంకుమ చల్లిన ఆనవాళ్లను నీటితో శుభ్రం చేశారు.



# బెంగాల్ లో విజయం వెనుక 'ఒకే ఒక్కడు'- మోదీ, షా, సువేందు నమ్మిన ట్రబుల్ షూటర్..!!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సెంట్రల్ డెస్క్ :**
బెంగాల్ లో బీజేపీ ఎట్టకేలకు విజయం సాధించింది. సుదీర్ఘ కాల నిరీక్షణ ఫలించింది. మమతా కోటలను బీజేపీ కూల్చి కాషాయ జెండా ఎగుర వేసింది. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నికల ఫలితాలు మార్గం సుగమం చేసాయి. అయితే.. బెంగాల్ లో ఈ విజయం వెనుక మోదీ– షా నమ్మిన ట్రబుల్ షూటర్ శ్రమ దాగి ఉంది. సువేందు తెర పైన.. ఈ వ్యూహకర్త తెర వెనుక పక్కా ప్రణాళికా బద్దంగా పార్టీని విజయం వైపు నడిపించారు. హర్యానా.. బీహార్ లో.. ఇప్పుడు బెంగాల్ లో ఈ ఒకే ఒక్కడు బీజేపీ విజయం వెనుక కీలక పాత్ర పోషించారు.బెంగాల్ లో దీదీని ఓడించి బీజేపీ పాగా వేసింది. ఈ విజయం మోదీ –షా కు దక్కుతుందని అందరూ భావిస్తారు. వారిద్దరి ప్రచారం.. మార్గదర్శనం ఉన్నప్పటికీ.. రెండేళ్ల క్రితమే బెంగాల్ లో అడుగు పెట్టి.. ప్రతీ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ.. పక్కా వ్యూహాత్మకంగా విజయ తీరా లకు చేర్చిన పార్టీ వ్యూహకర్త ది ఇక్కడ కీలక పాత్ర. హర్యానా.. బీహార్ లో తమ అంచనాలను నిజం చేస్తూ పార్టీని గెలిపించిన సునీల్ బన్సాల్ కు మోదీ - షా ద్వయం బెంగాల్ బాధ్యతలను ప్రత్యేకం గా అప్పగించింది. దీంతో.. రెండేళ్ల క్రితమే సునీల్ బన్సాల్ తన మకాం బెంగాల్ కు మార్చేసారు. ఇక, అక్కడ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య, సువేందు అధికారి లాంటి వారిని సమన్వయం చేసుకుంటూ పోలింగ్ బూత్ స్థాయి నుంచి నియోజకవర్గాల వరకు పార్టీని సమాయత్తం చేసారు. టీఎంసీ బలం.. బలహీనతలను నియోజకవర్గాల వారీగా గుర్తించి స్థానిక వ్యూహాలను అమలు చేసారు. ప్రతీ పది రోజులకు ఒక సారి మోదీ– షా ను కలిసి స్థానిక నివేదికలు అందించే వారు. వారి సూచనల మేరకు క్షేత్ర స్థాయిలో పార్టీ కేడర్ ను ముందుకు నడిపించారు.





రెండేళ్లుగా ప్రణాళికా బద్దంగా.. వ్యూహాత్మకంగా
ప్రతీ 60 మంది ఓటర్లకు ఒక పార్టీ ప్రముఖ్ ను అనుసంధానం చేసారు. ప్రతీ పోలింగ్ బూత్ పరిధి లో 15 మంది ఖచ్చితంగా బీజేపీకి అనుబంధంగా మార్చుకున్నారు. ఈ స్థాయిలో నెట్‌వర్క్‌ను బన్సల్ నిశితంగా .. ప్రణాళికా బద్దంగా నిర్వహించారు. ఇక.. సునీల్ బన్సాల్ కు మరో ముఖ్య నేత భూపేంద్ర యాదవ్ పార్టీ సమన్వయ బాధ్యతలను పర్యవేక్షించారు. దాదాపుగా రాష్ట్రంలో 1.65 లక్షల చిన్న పాటి సమావేశాలు... 12 వేల కు పైగా గ్రామ స్థాయి మీటింగ్స్ నిర్వహించారు. 220 నియోజకవర్గాలను ఎంపిక చేసుకొని అక్కడ.. ప్రత్యేకంగా పార్టీ సమన్వయకర్తలను ఏర్పాటు చేసారు. వారితో నిరంతరం టచ్ లో ఉంటూ.. బీజేపీ అనుబంధ సంఘాల సహకారం తీసుకుంటూ ఓటర్లను తమ వైపుతిప్పుకున్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో మోదీ–షా సభలు.. ప్రచారం చేసేలా ప్లాన్ చేసారు. అభ్యర్థుల ఎంపిక.. మేనిఫెస్టో సైతం వారే ఖరారు చేసారు. ఇక, ఇప్పుడు బీజేపీ ఎంతో కాలంగా వేచి చూస్తున్న ఫలితం వచ్చేసింది. మమతా కోటలను కూల్చివేసి బీజేపీ కొత్త చరిత్రలిఖించి

# హ్యాండ్ బాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

**జమ్మికుంట, మే 04, ( హైదరాబాద్ పల్స్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి మైదానంలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే వేసవి క్రీడా శిక్షణ శిబిరంను కొరపల్లి సర్పంచ్ మధుసూదన్ ఉప సర్పంచ్ రాజు యాదవ్ గ్రామపంచాయతీ సెక్రెటరీ తారక రామారావు ప్రారంభించడం జరిగిందని కోరపల్లి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీను తెలిపారుఇట్టి శిక్షణ శిబిరంలో 10 సంవత్సరముల వయస్సు నుండి 16 సంవత్సరములు వయసు గల బాల బాలికలు పాల్గొనవచ్చు ఇట్టి కార్యక్రమంలో కోరపల్లి ఉప సర్పంచ్ రాజు యాదవ్ మాట్లాడుతూ కోరపల్లి గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులతోపాటు చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల విద్యార్థులు కూడా అందరు శిక్షణ శిబిరంలో పాల్గొని ఈ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే మంచి మెలకువలు నేర్చుకొని తద్వారా రాష్ట్రస్థాయికి జాతీయ స్థాయికి ఎంపికై మన జిల్లాకు మండలానికి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అలాగే ఇట్టి సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొంటున్నా విద్యార్థిని విద్యార్థులకు అందరికీ టీషర్ట్స్ షాట్లు బహుకరించడం జరుగుతుందని సర్పంచ్ ఉపసర్పంచ్ తెలియజేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ క్రీడాకారులందరీ కి విద్యా ఉద్యోగ అవకాశాలలో 2% స్పోర్ట్స్ కోట ఉంటుందని దీన్ని క్రీడాకారులందరు




సద్వినియోగం చేసుకోవడానికి ఈ శిక్షణ శిబిరంలో మంచి నైపుణ్యాలు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు జాతీయస్థాయి క్రీడాకారులు చక్రధర్ హరి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధ్వర్యంలో పదవ తరగతి టాపర్స్ కి సత్కారం



రాజపేట మండల టాపర్స్ ని అభినందిస్తూ సత్కరిస్తున్న ఎంఈఓ చందా రమేష్ బృందం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో సోమవారం 10 వ, తరగతి పరీక్షా పలితాలలలో మొదటి పది స్థానాలలో ర్యాంకులు వచ్చిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మొదటి స్థానం వచ్చిన విద్యార్థులకు చిరు సత్కారం జరిగింది. ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులకు పై చదువులకు సంబంధించి అవగాహన కల్పించి దిశానిర్దేశశీ జరిగింది. ఈ సందర్భంగా మండలంలో మొదటి పది స్థానాలలో పలితాలు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులకు 500 పై మార్కులు సాధించిన దాదాపు 100 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖ తరుపున అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.మనోజ్ కుమార్, తడ్క రాజు, విజయలక్ష్మి, ఎల్.రవీంద్రా రెడ్డి, కె.కిరణ్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎం.ఆర్.సి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. రాజపేట మండలంలో పదవ తరగతి పరీక్షలలో మొదటి పది స్థానాలు పొంది సత్కారం పొందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వీరే : ప్రథమ స్థానంలో కె.ప్రజ్వల్, రఘునాథపురం, 569 మార్కులు,




ద్వితీయ స్థానంలో జి.స్రవంతి, చల్లూరు మార్కులు 567, తృతీయ స్థానం ఎస్.భానుశ్రీ, రఘునాథపురం మార్కులు 565, నాల్గోవ స్థానంలో జి.తేజస్విని, దూదివెంకటాపురం మార్కులు 564, ఐదవ స్థానం బి.రాంతేజ్, రఘునాథపురం మార్కులు 562, ఆరవ స్థానంలో కె.రిషిత రాజపేట మార్కులు 560, ఏడవ స్థానం పి.బిందు మాధవ్, రఘునాథపురం, మార్కులు 559, ఎనిమిదవ స్థానంలో ఎం.అజయ్, రఘునాథపురం మార్కులు 558, పదవ స్థానంలో కె.సాధన రఘునాథపురం, మార్కులు 554 సాధించినట్లు ఎంఈఓ వివరించారు.

# బెంగాల్‌లో బీజేపీ విజయంపై పవన్ షాకింగ్ కామెంట్స్


## ఎక్స్ వేదికగా స్పందించిన పవన్.. మార్పు, అభివృద్ధి కోసం ప్రజలు ఈ తీర్పు ఇచ్చారన్నారు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, మెయిన్ డెస్క్:** పశ్చిమబెంగాల్ ఫలితాలపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎక్స్ వేదికగా స్పందించిన పవన్.. మార్పు, అభివృద్ధి కోసం ప్రజలు ఈ తీర్పు ఇచ్చారన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరిగిన ఎన్నికల ఫలితాలు, అభివృద్ధి పట్ల, పరిపాలనలో నిర్ణయాత్మక మార్పు పట్ల ప్రజల ప్రాధాన్యతను స్పష్టంగా చూపించేలా ఉన్నాయన్నారు. అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలు అభివృద్ధి చేసే నాయకత్వానికి తమ మద్దతు తెలపగా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ ప్రజలు రాజకీయమార్పును కోరుకున్నారన్నారు. మోడీ నాయకత్వంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వ్యూహాత్మక నిర్దేశంతో అమిత్ షా రాజకీయ చతురతతో బీజేపీ పశ్చిమ బెంగాల్ లో చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని పేర్కొన్నారు. ఈ విజయానికి గాను బీజేపీ నాయకత్వానికి అభినందనలు తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన, అక్రమ చొరబాట్లు.. శాంతి భద్రతల సమస్యలు లాంటి సవాళ్లను ఎదుర్కొన్న బెంగాల్ గడ్డపై ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుండటం స్థిరత్వానికి, పురోగతికి ఆశ కల్పిస్తూ భరోసాను ఇస్తోందన్నారు. అస్సాంను బీజేపీ వరుసగా మూడోసారి కైవసం చేసుకున్నందుకు, ప్రజల విశ్వాసాన్ని నిరంతర విశ్వాసాన్ని ప్రతిబింబిస్తూ రెండోసారి సీఎం అవ్వబోతున్నందుకు హిమంత భిశ్వశర్మకు అభినందనలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. కేరళలోని యూడీఎఫ్ నాయకత్వానికి మరియు పుదుచ్చేరిలోని ఎన్డీఏ



మిత్రపక్షాలకు వారి విజయాలకు కూడా అభినందనలు తెలిపారు. మొదటి ఎన్నికల్లోనే తమిళనాట ఘన విజయం సాధించినందుకు టీవీకే పార్టీకి, విజయ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# యాదగిరిగుట్ట పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం 11వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఇల్లును ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి ఇచ్చిన మాట ప్రకారం పట్టు వస్త్రాలు, యాట పొట్టేలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మహిళలు, యువత, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, పేదల ఇల్లు కల నెరవేరడం ప్రభుత్వం సంకల్పబలం అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు

# శ్రీ బీరప్ప స్వామి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ముట్టకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించిన బీరప్ప స్వామి పండుగ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఐలయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలసి పండుగ వేడుకల్లో పాల్గొని, వారి ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని, యువత సంప్రదాయాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఉత్తమ విద్యార్థులకు పాలకవర్గం సత్కారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సర్పంచ్ కోయ మధు, ఉపసర్పంచ్ నమిలే కేదారి, వార్డు సభ్యులు సోమవారం అభినందనలు తెలియజేస్తు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోయ మధు పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ముందు ముందు ఇంకా మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు

# అంగారక చవితి సందర్భంగా...సిద్ధివినాయక ఆలయంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్.పి

**భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవాలి**

**అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రెజింతల్- సిద్ధివినాయక ఆలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. అక్కడి బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పౌర్ణమి తరువాత నాల్గవ రోజు వచ్చే మంగళవారాన్ని అంగారక చవితిగా భావిస్తూ, ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకొని సిద్ధివినాయక ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున సిద్ధివినాయక ఆలయం రెజింతల్ లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రద్దీని సమర్థవంతంగా నియంత్రిస్తూ, ట్రాఫిక్ నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్శనలో ఎస్పీ గారి వెంబడి జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, రూరల్ సిఐ హనుమంతు, హద్నూర్ ఎస్ఐ సుజిత్, టెంపుల్ యాజమాన్యం తదితరులు ఉన్నారు.

# శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు సమర్పించి రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, ఆలేరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధించాలని ప్రార్థించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని ఆలయాన్ని భక్తిరసంతో నింపారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఆత్మీయంగా విన్నారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇండ్ల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.“ప్రజల ఆశీర్వాదాలే నాకు బలం... ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం నా బాధ్యత” అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజావాణి ఇకపై డివిజన్ స్థాయిలోనే: కలెక్టర్ ప్రతీక్ జైన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాలో నేటి నుండి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కారం కోసం అధికారులకు సూచనలు చేశారు.

## రఘునాథపురంలో నేతన్నకు ఆరోగ్య భద్రత క్యాంపు

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** నేతన్నకు ఆరోగ్య భద్రత ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రోజు రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో చేనేత కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజిషియాన్, ఆర్థో, కంటి పరీక్షలు నిర్వహిశీచారు. సుమారు 99 మంది చేనేత కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఈ శిబిరం ను జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మోస్సెస్ రాజ్, జనరల్ ఫిజీషియన్, డాక్టర్ కిరణ్ ఆర్థోపెడిక్, డాక్టర్ నబీలా ఆప్తమాలజిస్ట్, సూపర్వైజర్ విజయలక్ష్మి, చైతన్య, మానస, ఉషారాణి హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, కవిత, టీబి సూపర్వైజర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నటేష్, ఎక్సరే టెక్నీషియన్ ఉమేష్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఒక్క ఫైల్ మిస్ కావొద్దు.. అధికారులకు పశ్చిమ బెంగాల్ సీఎస్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సెంట్రల్ బ్యూరో:** పశ్చిమ బెంగాల్ లో 15 ఏళ్ల టీఎంసీ అధికారానికి ఫుల్ స్టాప్ పడింది. మమతా బెనర్జీకి పాలనకు గుడ్ బై చెబుతూ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి బీజేపీకి ఓటర్లు పట్టం కట్టారు. ఈ విషయం పట్ల బీజేపీ ఫుల్ జోష్?లో ఉండగా ఓటమి పట్ల టీఎంసీ తీవ్ర నిరాశ చెందుతోంది. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని ఫైళ్లు మరియు ముఖ్యమైన పత్రాల భద్రతపై అత్యంత కీలకమైన ఆదేశాలను జారీ అయ్యాయి. కార్యాలయాల నుండి ఎటువంటి ముఖ్యమైన పత్రాలు లేదా ఫైళ్లను తొలగించడం, నష్టం కలిగించడం లేదా బయటకు తీసుకువెళ్లడం జరగకుండా చూడాలంటూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని శాఖల కార్యదర్శులు, కార్యాలయ అధిపతులకు ఒక కీలక ఉత్తర్వు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ నారియాల పేరుతో ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో 15 ఏళ్ల పాటు అరాచక పాలన సాగిందంటూ ఎన్నికల ప్రచారంలో విమర్శలు చేసిన సంగతి తెలిసిందే

# 'తిరిగి వెళ్లిపోండి.. ఇక్కడ ఉండటానికి వీల్లేదు'

## : బెంగాల్ ఫలితాలపై నవనీత్ రాణా హాట్ కామెంట్స్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సెంట్రల్ డెస్క్:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ట్రెండ్స్ ఉత్కంఠ రేపుతున్న వేళ, రాజకీయ విమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లక్ష్యంగా బీజేపీ మద్దతుదారు, ఎంపీ నవనీత్ రాణా ఘాటు వ్యాఖ్యలు చేశారు. బెంగాల్‌లో మమత 'ఖేలా' (ఆట) ముగిసిందని, ఇక అక్కడ అభివృద్ధి పర్వం ప్రారంభం కాబోతోందని ఆమె వ్యాఖ్యానించారు. మమతా బెనర్జీ గతంలో ఇచ్చిన 'ఖేలా హోబే' (ఆట ఆడదాం) నినాదాన్ని ప్రస్తావిస్తూ ఆమెపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "బెంగాల్ ప్రజలు మార్పును కోరుకున్నారు. దీదీ (మమత) ఆడిన హింసాత్మక రాజకీయాల ఆట ముగిసింది (ఖేలా ఖతం). ఇప్పుడు రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో అభివృద్ధి (వికాస్) మొదలవుతుంది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. టీఎంసీ పాలనలో బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని, అవినీతి పెరిగిపోయిందని నవనీత్ రాణా ఆరోపించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు ఈ ఎన్నికల ఫలితాలే సమాధానమని ఆమె అన్నారు. మమతా బెనర్జీ నియంతృత్వ వైఖరికి స్వస్తి పలకాలని బెంగాల్ ఓటర్లు నిర్ణయించుకున్నారని, అందుకే బీజేపీకి భారీ స్థాయిలో మద్దతు లభిస్తోందని ఆమె పేర్కొన్నారు. దీదీ పాలనలో బంగ్లాదేశ్ నుంచి భారీగా వలసలు జరిగాయని.. వారంతా తిరిగి వెళ్లిపోవాలని ఈ సందర్భంగా నవనీత్ రాణా పిలుపునిచ్చారు.

**బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం..**

కౌంటింగ్ ట్రెండ్స్‌లో బీజేపీ అత్యధిక స్థానాల్లో ఆధిక్యంలో ఉండటంతో నవనీత్ రాణా హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంపై బెంగాల్ ప్రజలకు నమ్మకం కుదిరిందని, ఈ ఫలితాలు దేశ రాజకీయాల్లోనే కీలక మలుపు అని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం బెంగాల్‌లో బీజేపీ 190 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, టీఎంసీ కేవలం 97 స్థానాలకే పరిమితమైనట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో నవనీత్ రాణా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.


# 3 రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం

### యాదగిరిగుట్టలో బిజెపి నాయకుల సంబరాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట బీజేపీ పార్టీ భారతదేశంలో జరిగిన 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో 3 రాష్ట్రాల్లో విజయం సాధించినందుకు సోమవారం సాయంత్రం యాదగిరిగుట్ట పట్టణంలో బాణసంచా పేల్చి సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ బెంగాల్ లో మమతా బెనర్జీ రాక్షస పాలన నేటితో అంతం అయింది హిందువులని హింసించిన క్రూర దీదీ గద్దె దింపినందుకు హర్షిస్తున్నాం భారతదేశంలో హిందువులకు మద్దతుగా ఉన్న పార్టీ కేవలం బీజేపీ పార్టీ మాత్రమే ప్రపంచ స్థాయిలో దేశాన్ని నంబర్ వన్ చేసిన ఘనత మన ప్రియతమ ప్రధాని మోడీ కే చెందుతుంది వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కూడా అధికారంలో వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ బోధ రాధ సురేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, పట్టణ మాజీ అధ్యక్షులు శ్యామ్, మండల మాజీ అధ్యక్షులు సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజూ నరేష్, కార్యదర్శులు దొమ్మాట ప్రభాకర్, ఆలేటి కర్ణ, సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి, మిట్ట వీరేశం, బెలిదే అశోక్, నంగునూరి బాలరాజు, అజయ్, బాలు, వంశీ, విజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# నగ్న పూజల పేరుతో యువతికి ఎర.. ఒక్కరాత్రికి రూ.30 లక్షలు అంటూ.. చివరికి..



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సెంట్రల్ డెస్క్ :** బెంగళూరు దక్షిణ జిల్లా పరిధిలోని రామనగర తాలూకాలో మూఢనమ్మకాల ముసుగులో జరుగుతున్న ఒక దారుణమైన వేధింపుల ఉదంతం వెలుగులోకి వచ్చింది. కేవలం ఒక రాత్రి నగ్న పూజల్లో కూర్చుంటే రూ. 30 లక్షలు ఇస్తానని ఆశ చూపి, ఒక యువతిని లోబర్చుకోవాలని ప్రయత్నించిన కిరణ్ అనే వ్యక్తిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు వృత్తిరీత్యా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 12వ తేదీన సదరు యువతికి ఫోన్ చేసిన నిందితుడు, పూజకు సహకరిస్తే భారీ మొత్తంలో నగదు ఇస్తానని నమ్మబలికాడు. ఈ క్రమంలో నిందితుడు తన వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ, పూజకు అర్హత ఉండాలంటే శరీరంలో ఎక్కడా పుట్టుమచ్చలు ఉండకూడదని ఆ యువతికి నిబంధనలు పెట్టాడు. ఆ నెపంతో ఆమె నగ్న చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపించాలని తీవ్రంగా ఒత్తిడి తెచ్చాడు. అంతటితో ఆగకుండా, నిరంతరం ఫోన్ కాల్స్ మరియు సందేశాలతో ఆమెను వేధింపులకు గురిచేయడం ప్రారంభించాడు. నిందితుడి ప్రవర్తనతో భయాందోళనకు గురైన ఆ యువతి, చివరకు ధైర్యం చేసి తన తల్లితో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కిరణ్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. డబ్బు ఆశ చూపి ఇలాంటి మూఢనమ్మకాల పేరుతో యువతులను వేధింపులకు గురిచేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## రైతులను నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలు తప్పవు: మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు చింత ప్రభాకర్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. శనగ పంటను కొనుగోలు కేంద్రానికి తెచ్చి నెలరోజులు గడిచినా ఇప్పటికీ కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా, ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి మోసం చేశారని, రైతు భరోసా సక్రమంగా అందడం లేదన్నారు. రాష్ట్రంలో పంటల కొనుగోళ్లు సరిగా జరగడం లేదని, ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా ముఖ్యమంత్రి, మంత్రులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వడదెబ్బలు, పిడుగులు, గుండెపోటులతో రైతులు మృతిచెందుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా నిలుస్తామని, అవసరమైతే అధికార కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

## దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా వంగపల్లి అంజయ్య స్వామికి అవార్డు ప్రధానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి డిఎస్ఆర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు అవార్డులు ప్రధానం, సన్మానం చేయడం జరిగినది ఇందులో భాగంగా డాక్టర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి సమాజ సేవలను నిర్వహిస్తున్నందుకు గాను ఈ సంస్థ వారు గుర్తించి ఆదివారం రోజు త్యాగరాయగానసభ చిక్కడపల్లి హైదరాబాద్ నందు డిఎస్ఆర్ ఫౌండేషన్ సంస్థవారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డు డాక్టర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామికి ప్రధానం సన్మానం చేయడం జరిగినది నన్ను గుర్తించి ఈ అవార్డు ఇచ్చిన డిఎస్ఆర్ సంస్థ నిర్వాహకులకు డాక్టర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి కృతజ్ఞతలు తెలియజెసారు.

# రేణికుంటలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సోమవారం రోజు ఘనగా సాంప్రదాయంగా జరిగింది. బోళ్ల ఇందిరా నర్సిరెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ఆహ్వానించగా గుత్త రజిని జగన్ రెడ్డి, తోకల అశ్విని కరుణాకర్ రెడ్డి పుణ్య దంపతులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. 11:45 లకు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చలివేదుల రాజేశ్వర శర్మ జోషి మల్లికార్జున శర్మ బృందం వేదమంత్రోచ్చారణల మధ్య జరిగింది. అంతకుముందు ఉదయం 6 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం రిత్విక్ మరణం, అఖండ దీపారాధన ధ్వజారోహణం, దేవతాఆహ్వానం జలాధివాసం, పుష్పాదివాసం షయ్యాదివాసం, గర్తాన్యాసం, అనంతరం భక్తుల జయ జయ ధ్వానాల మధ్య శ్రీ స్వామి వారి మూలమూర్తి యంత్ర ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. బలిహరణ, పూర్ణాహుతి, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చకులు రేగొండ పాండురంగం, బోళ్ల ఇందిర నర్సిరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు రేణికుంట గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజపేటలో వరిమడ్ల నిర్మల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని వరిమడ్ల నిర్మల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, స్వామి, మహేష్, ప్రశాంత్, కిషోర్, ప్రశాంత్ మహేష్, కుటుంబ సభ్యులు బంధువులు ఉన్నారు

# టీఎంసీ ఘోర ఓటమి పై హీరో నిఖిల్ సంచలన పోస్ట్!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సెంట్రల్ డెస్క్:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంచలన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు దిశగా ముందుకు సాగుతోంది. ఈ ఫలితాలపై టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగాల్ ప్రజలు దేనినీ మర్చిపోలేదని, అలాగే క్షమించ లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సామాన్య పౌరుల భద్రతను, అవసరాలను విస్మరించిన ప్రభుత్వానికి అక్కడి ఓటర్లు తగిన బుద్ధి చెప్పారని నిఖిల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. కోల్‌కతాలోని ఆర్.జి. కర్ మెడికల్ కాలేజీలో ఒక జూనియర్ డాక్టర్‌పై జరిగిన హేయమైన అత్యాచారం, హత్య ఉదంతాన్ని ఉద్దేశించి నిఖిల్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోంది. ఆ బాధితురాలికి ఇప్పుడు న్యాయం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించిందని నిఖిల్ పరోక్షంగా చురకలు వేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది.

# ఖలిస్థానీ తీవ్రవాదులు జాతీయ భద్రతకే ముప్పు..కెనడా సంచలన ప్రకటన!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, సెంట్రల్ డెస్క్ :** కెనడా గడ్డపై కార్యకలాపాలు సాగిస్తున్న ఖలిస్థానీ తీవ్రవాదులు ఆ దేశానికే పెను ముప్పుగా పరిణమించారని కెనడా నిఘా సంస్థ సంచలన ప్రకటన చేసింది. 'కెనడా బేస్డ్ ఖలిస్థానీ ఎక్స్‌ట్రీమిస్ట్' గ్రూపులను ఆ దేశ జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమించిన శక్తులుగా తన 2025 వార్షిక నివేదికలో పేర్కొంది. ఈ బృందాలు కెనడాలోని వివిధ సంస్థలను, మతపరమైన వేదికలను తమ హింసాత్మక ఎజెండాను ప్రచారం చేయడానికి మరియు నిధుల సమీకరణకు వాడుకుంటున్నాయని నిఘా సంస్థ హెచ్చరించింది. ఈ తీవ్రవాద గ్రూపుల కార్యకలాపాలు కేవలం భారత్‌కే కాకుండా, కెనడా అంతర్గత భద్రతకు మరియు ప్రయోజనాలకు కూడా గండంగా మారాయని నివేదిక స్పష్టం చేసింది. చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే, 1985లో జరిగిన ఎయిర్ ఇండియా ఫ్లైట్ 182 (కనిష్క) పేలుడు ఘటనను ఈ సందర్భంగా నివేదిక గుర్తు చేసింది. 329 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ ఘోర ఉగ్రదాడి కెనడా చరిత్రలోనే అత్యంత భయంకరమైనదిగా నమోదైంది. ఈ దాడులకు పాల్పడిన ప్రధాన నిందితులు కెనడా కేంద్రంగా పనిచేసే ఖలిస్థానీ తీవ్రవాద గ్రూపులకు చెందినవారేనని నిరూపితమైంది. ఈ దారుణం జరిగి 40 ఏళ్లు గడిచిన నేపథ్యంలో, నేటికీ అవే శక్తులు కొత్త రూపాల్లో హింసను ప్రేరేపిస్తుండటంపై కెనడా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. గతంలో ఈ విషయంలో భారత్ చేసిన హెచ్చరికలను కెనడా పెద్దగా పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నప్పటికీ, తాజా నివేదికతో కెనడా తన వైఖరిని మార్చుకున్నట్లు కనిపిస్తోంది. అయితే, ఖలిస్థాన్ ఏర్పాటు కోసం శాంతియుత మార్గాల్లో, చట్టబద్ధంగా పోరాడే వారిని తాము తీవ్రవాదులుగా పరిగణించడం లేదని కెనడా నిఘా సంస్థ స్పష్టం చేసింది. ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు కెనడియన్లకు ఉంటుందని, కానీ మతం పేరుతో హింసను ప్రేరేపించడం, విదేశీ దౌత్యవేత్తలను లక్ష్యంగా చేసుకోవడం వంటి చర్యలను సహించేది లేదని పేర్కొంది.




ఇటీవల కాలంలో కెనడాలోని హిందూ దేవాలయాలపై దాడులు, భారత దౌత్య కార్యాలయాల ముందు నిరసనలు మితిమీరిన నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామం రాబోయే రోజుల్లో భారత్ మరియు కెనడా మధ్య దౌత్య సంబంధాలలో కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉంది.

# వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

**బారదాన, లారీల కొరతను వెంటనే పరిష్కరించాలి**
**కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** సోమవారం రోజున ఆలేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ను సిపిఎం ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు మార్కెట్లో గత 15 రోజులకు పైగా వడ్లు పోసినప్పటికీ ఇప్పటివరకు కాంట కాలేదని నిన్నటి వరకు భారదాన కొరత వల్ల రైతులు ఎదురుచూశారని ఇప్పుడు లారీల సమస్య వల్ల అంతంత మాత్రమే వడ్లు కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు మార్కెట్లో వచ్చిన వడ్లు తూకం అయి మిల్లుకు పోకుండా మార్కెట్లోనే ఉండడం వలన అనేక మంది రైతులు రోజు వచ్చి స్థలం లేకపోవడం వలన తమ కల్లాలలోనే వడ్లు పోసుకొని ఎదురుచూస్తున్నారని మార్కెట్లో స్థలం లేకుండా పోవడం వలన ఇక్కడికి తీసుకురాగా కల్లాలలోనే వడ్లు పోసి ఎదురుచూస్తున్నారని అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో అనుకోకుండా వర్షం పడి రైతులు ఆరుగాలం కష్టపడ్డ శ్రమ వరద నీటి పాలు అవుతుందని దిన దిన గండంగా కాలం గడుపుతున్నారని అన్నారు. మార్కెట్లో రైతులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆలేరు మార్కెట్ యార్డులో వచ్చే ధాన్యంకి సరిపోను సీసీ లేకపోవడం వలన మార్కెట్ అంతా గుంతలు గుంతలు ఉందని ఈ పరిస్థితుల్లో గడ్డి వర్షం వస్తే మార్కెట్ కు వచ్చిన వరి ఇక్కడే మొల్కెత్తే పరిస్థితి ఉందని వెంటనే స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి ఆలేరు మార్కెట్ యార్డ్ కు సరిపోను సీసీ ని ఏర్పాటు చేసి రైతుల శ్రమను ధాన్యాన్ని కాపాడాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్, సిఐటియు నాయకులు మొరిగాడి రమేష్, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్, మోరిగాడి అశోక్, రైతులు ఇక్కిరి కొమరయ్య, పూల మహేందర్, బి.పాపిరెడ్డి, లక్కాకుల రమేష్, గాదరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య బేషరతుగా హరీశ్‌రావుకు క్షమాపణలు చెప్పాలి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 04, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఆందోళన చేపట్టారు. ప్రధాన రోడ్డుపై ర్యాలీ నిర్వహించిన పార్టీ నేతలు 'ఖబర్దార్ ఐలయ్య', 'డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన కూడలిలో ఐలయ్య దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పలుమార్లు ఎమ్మెల్యేగా, ఇరిగేషన్, ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. హోదా మరిచి మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరిధాన్యం కొనుగోళ్లు మందగించాయని, ఇంకా 30 శాతం వరకు కొనుగోళ్లు పూర్తి కాలేదని ఆరోపించారు. రైతుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. బీర్ల ఐలయ్య వెంటనే హరీశ్‌రావుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ మాజీ జనరల్ సెక్రటరీ పాపట్ల నరహరి, యువజన నాయకులు ముక్యర్ల సతీష్ యాదవ్, బాలయ్య, సర్పంచ్ గడ్డం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాతీర్పును శిరసావహిస్తున్నాం. ఎంకే స్టాలిన్ తొలి స్పందన

చెన్నై: తమిళనాడులో డీఎంకే కూటమి ఓటమిపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (వీఖ క్ఖశ్రీఱఅ) తొలిసారి స్పందించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తున్నామని, విజేతలను అభినందిస్తున్నామని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. డీఎంకే ప్రభుత్వం సాధించిన రికార్డును స్టాలిన్ సమర్థించుకున్నారు. గత ఐదేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. తమిళనాడు ప్రజలకు సుపరిపాలన అందించామని తెలిపారు. అన్ని విధాలుగా తమిళనాడు ఉన్నతికి పాటుపడ్డామని, ప్రభుత్వం సాధించిన విజయాలనే ప్రచారంగా తీసుకుని ఎన్నికలకు వెళ్లామని వివరించారు. డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రసివ్ అలెయన్స్‌కు మద్దతుగా నిలిచి ఓటు వేసిన వారికి, ఓటు వేయడం మరిచిపోయిన వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అంతరాత్మ ప్రబోధం మేరకు ప్రజల కోసమే తాము పనిచేశామని చెప్పారు.

గెలుపు ఓటములు సహజం..

తన రాజకీయ జీవితంలో ఘన విజయాలు, ఓటములను కూడా చవిచూసినట్టు స్టాలిన్ చెప్పారు. కేవలం గెలుపు ఓటముల కంటే సిద్ధాంతాలు, విధానాలు ముఖ్యమన్నారు. ఎలాంటి నిరాశనిస్పృహలకు లోనుకాకుండా డీఎంకే రాజకీయ ప్రయాణానికి కొనసాగిస్తుందని చెప్పారు. ఇంతవరకూ ప్రజల కోసం ఆదర్శప్రాయమైన అధికార పార్టీగా పనిచేసిన డీఎంకే ఇకనుంచి ఆదర్శవంతమైన విపక్ష పార్టీగా పనిచేస్తుందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.





Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.